

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 29 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


## వర్షాలతో రైతులకు
# అధైర్యం వద్దు

**రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు**

**తేమ శాతం మిషన్ సీజ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి :** మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన ధాన్యానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , వలిగొండ ..మిగతా 2లో

## ప్రతిఫలం
# ఆశించొద్దు

**పారదర్శకంగా సేవలు అందించాలి**

**ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలి**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**




**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని, ప్రతి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రీజినల్ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్' సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అధికారులు మరియు సిబ్బందిచే ..మిగతా 2లో



## నూతికి డిసిసి
# పీఠం దక్కేనా?

**కరడు గట్టిన కాంగ్రెస్ నేత నూతి !**

**భట్టికి నమ్మిన బంటు**

**కాంగ్రెస్ పటిష్టతకు ఏళ్ల తరబడి సేవలు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కరడు గట్టిన కాంగ్రెస్ నేతగా నూతి సత్యనారాయణ గౌడ్ పేరొందాడు. 4 దశాబ్దాలుగా కాంగ్రెస్ తోనే పేగు బంధం. కాంగ్రెస్ పటిష్టతకు ఏళ్ల తరబడి సేవలందిస్తుండ్రు. సాధారణ కార్యకర్త నుంచి వివిధ హెూదాల్లో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక భూమిక పోషిస్తూ పార్టీ పటిష్టతకు విశిష్ట కృషి. కాంగ్రెస్ అగ్రనేతలతో అందరితో కలివిడిగా ఉంటూనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడిగా చెలామణి. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా వైరా మండలం స్ధానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి కరుడు గట్టిన కాంగ్రెస్ వాది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం స్ధానాల లక్ష్మీపురం కావటం భట్టికి ప్రధాన అనుచరుడు కావడం కాంగ్రెస్ పార్టీలో 1985 నుండి కీలకంగా వివిధ బాధ్యతలలో ..మిగతా 2లో

## విద్యుత్ లైన్ పనులు
# త్వరితగతిన చేపట్టాలి

**పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా పనులు**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ..మిగతా 2లో



# అలక్ష్యం వహిస్తే...ఉపేక్షించం

**వసతిగృహం ఆకస్మిక తనిఖీ.. ఇంచార్జ్ పై ఆగ్రహం**

**కస్తూరిబా, ఆదర్శ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్**

**నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పొద్దంటూ ఎస్ఓపై ఆగ్రహం**

**వలిగొండ/అక్షిత న్యూస్:** విద్యార్థుల వసతి గృహం నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ..మిగతా 2లో

## వర్షాలతో రైతులకు అధైర్యం వద్దు



**మొదటి పేజీ తరువాయి...**

మండలంలోని నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎవ్వరు కూడా అధైర్యం చెందవద్దని వాతావరణం అనుకూలించే వరకు ధాన్యం చుట్టూ టార్పాలిన్లు, మడిగేలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షెడ్ల మీద నుండి వర్షం నీరు కారడం వలన ధాన్యం కొట్టుకుపోతోందని రైతులు కోరడంతో వెంటనే డోర్ లు నిర్మించాలని మార్కెట్ యార్డు అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డు మొత్తం తిరిగి పరిశీలించారు. ధాన్యం కుప్పలు ఆరబోయడానికి కాంక్రీట్ సరిగా వేయక గుంతలుగా ఉన్నందున కాంక్రీట్ మధ్యలో గుంతలు పది ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొరం పోసి లెవల్ చేయాలన్నారు. మార్కెట్ యార్డులో కరెంటు లో లెవల్ లైన్ ప్రమాదకరంగా ఉంది లారీలు వచ్చి పోయేందుకు ఇబ్బంది కలగకుండా వెంటనే లైన్ మార్చి పెద్దగా ఉన్న కొత్త పోల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీకి ఆదేశాలు జారీ చేశారు. తేమ శాతం చూసే పాత మాయిచ్చేర్ మిషన్ లో తేమ శాతం ఎక్కువగా చూపించడంతో దానిని సీజ్ చేసి ఇంకో మాయిచ్చేర్ మిషన్ తెప్పించి చెక్ చేసి తేమ శాతం చెక్ చేసి ఉపయోగించాలన్నారు. మార్కెట్ లో ఉన్న ధాన్యం వెంటనే తేమ శాతం చెక్ చేసి వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతున్నందున మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి 2 గంటల్లో రామన్నపేట మార్కెట్ యార్డు కి లారీ పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ పనులు త్వరితగతిన చేపట్టాలి



**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ తన చాంబర్లో పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటు విషయంపై డీఎఫ్ఓ అరవింద్ ప్రసాద్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమయ్యే స్థలం గురించి అధికారులు చేసిన సర్వే నివేదికను పరిశీలించారు. ఇందుకోసం మొత్తం 1526 మీటర్ల అటవీ భూమి అవసరం పడుతుందని సర్వే నివేదికలో పేర్కొనగా, ఇందుకు కమిటీ ఆమోదం తెలిపింది అని చెప్పారు. ఇక విద్యుత్ లైన్ వేసేందుకు కమిటీ నుంచి లైన్ క్లియర్ అయినట్లు చెప్పారు. ఇక వెంటనే పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. అయితే లైను ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ అధికారులు అవసరం మేరకే ఒక పద్ధతి ప్రకారం కొమ్మలను తొలగించాలని కలెక్టర్ సూచించారు. కొమ్మలను తొలగించే ముందు అటవీ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా, వనపర్తి మండలం పరిధిలోని సవాయిగూడెం గ్రామ చెరువుకు నీటి సరఫరా చేసేందుకు కాలువ నిర్మాణం గురించి నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకోసం కావాల్సిన అటవీ స్థలం గురించి పర్వేష్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. వెంటనే సవాయిగూడెం చెరువుకు నీరు అందించేందుకు కాల్వ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా గ్రామంలో పంట అవసరాలకు సాగునీటిని అందించడం సులభతరం అవుతుందని తెలియజేశారు. సమావేశంలో డిఆర్ డిఓ ఉమాదేవి, నీటిపారుదల శాఖ అధికారి మధు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖర్, ఇ సెక్షన్ సూపరిడెంట్ సునీత, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతికి డిసిసి పీఠం దక్కేనా?

**మొదటి పేజీ తరువాయి...**

పనిచేయటంతో ఈసారి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నూతి సత్యనారాయణ గౌడ్ కి అవకాశం దక్కుతుందని కాంగ్రెస్ శ్రేణుల ఆశాభావం. కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తే.. నూతి సత్యనారాయణ గౌడ్ తల్లి తండ్రులు నూతి అనంతరాములు, అన్నపూర్ణమ్మ, (స్వతంత్ర సమర యోధులు) విధ్యాభ్యాసం 1 నుండి 4వ తరగతి వరకు స్నానాల లక్ష్మీపురం, వైరా మండలం, 5 నుండి 7వ తరగతి వరకు వైరా ప్రభుత్వ పాఠశాల, 8, 9 తరగతులు పూర్తి. అనంతరం హైదరాబాదు, ఇసామియా బజారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి. ప్రభుత్వ జూనియర్ కళాశాల వైరాలో ఇంటర్ పూర్తి చేశారు. డిగ్రీ బికాం వరకు డా. అంబేద్కర్ కాలేజ్, చిక్కడపల్లి హైదరాబాద్. 1984లో పూర్తిచేయడం. కాలేజ్ స్టూడెంట్ లైఫ్ యూత్ కాంగ్రేస్ లీడర్ గా యాక్టివ్ పార్టిసిపేషన్ చేశారు.అనంతరం కాంగ్రేస్ పార్టీ రాజకీయాల్లో స్వగ్రామమైన వైరాలో పాల్గొనడం.. అప్పటి సిపియం పార్టీకి వ్యతిరేకంగా సోసైటి ఎన్నికల్లో (1986 సం.లో) నాయకత్వంలో ఇప్పటి జిల్లా కాంగ్రేస్



అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రాసాద్ ని అధ్యక్షునిగా, 13 మంది డైరెక్టర్లతో కాంగ్రేస్ పార్టీ తరపున పోటీకి నిలపడం జరిగింది. ఆ క్రమములో కాంగ్రేస్ పార్టీ గెలుస్తుంది అని భావించిన సిపియం పార్టీవారు భీకరమైనటువంటి దాడి చేయటం దాదాపు 10 మంది తలలు పగలడం, 5 మంది కాళ్లు విరగటం జరిగింది. కేసులు నమోదు అయ్యాయి. 1987 నవంబరు నెలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా అకౌంటెంట్ గా నియమించబడి తమిళనాడు రాష్ట్రంలోని స్టేట్ ఫార్మ్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా చెన్నయ్ లో 3 ఏళ్ల కాలం పనిచేశారు. అనంతరం 1990 లో కేరళలోని అరాళం అనే ప్రాంతానికి బదిలీ పొంది 2 ఏండ్లు పనిచేశారు.రాజీవ్ గాంధి హాత్య అనంతరం దేశంలోని రాజకీయ పరిణామాలకు ప్రభావితుడై 1992లో ఉద్యోగానికి రాజీనామా చేశారు.తిరిగి వైరా రాజకీయాలల్లో కీలకమైన పాత్ర పోషించడం అప్పటి పిసిసి అధ్యక్షులు అర్మ్స్ టార్చ్ (ఆర్ మల్లు టార్చ్ ఫర్ రూరల్ పూర్) అనే ఎన్జివో సంస్థను ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో స్థాపించి ఖమ్మం జిల్లాకు సెక్రటరీగా పనిచేసి ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు బ్లెడ్ డోనేషన్ క్యాంపులు హెల్త్ క్యాంపులు స్వాతంత్ర సమర యోధులకు సన్మానాలు, వృద్ధులు, వృద్ధాప్య పెన్షన్లు ప్రభుత్వ పాఠశాలల్లో పలకలు పుస్తకాలు పంపిణి చేశారు. చలికాలంలో పేదలకు దుప్పట్ల పంపణి, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం గ్రామాల్లో శాంతి యాత్రలు నిర్వహించడం వంటివి చేశారు.1992 లో మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా కాంగ్రేస్ బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేశారు.1995 లో వైరా మేజర్ గ్రామ పంచాయితి వార్డు సభ్యులుగా గెలుపొందారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు.

# ప్రతిఫలం ఆశించొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

'సమగ్రత ప్రతిజ్ఞ' చేయించారు. సెంట్రల్ విజిలెన్స్ అవర్నెస్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా విజిలెన్స్ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ ఉద్యోగి బాధ్యత విజిలెన్స్, విజిలెన్స్ అందరి బాధ్యత, ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుంది. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని,ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు



అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, రీజినల్ విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అలక్ష్యం వహిస్తే...ఉపేక్షించం

**మొదటి పేజీ తరువాయి...**

ఉపేక్షించేది లేదని యాదాద్రి జిల్లా (పంచాయతీరాజ్) అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.మండలంలోని లోతుకుంటలోని కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ వసతి గృహం, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ ( పంచాయతీ రాజ్ ) భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భముగా వసతి గృహంలో విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఎక్కువగా ఉన్నదని మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని మూత్రశాల కు తలుపులు సరిగా లేవని,



మూడు రోజుల నుంచి స్నాక్స్ అందడం లేదని విద్యార్థులు కలెక్టర్కు వివరించారు. దీనిపై వెంటనే ఇంచార్జ్ వార్డెన్ దుర్గాను వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాధికారికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించాలని వారికి ఆదేశించారు. అనంతరం వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సగం సందర్శించారు. మందులు సక్రమంగా సరఫరా అవుతున్నాయా లేదా రోగులకి సరైన వైద్యం అందిస్తున్నారా లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్వాడిని కూడా సందర్శించి వాటిపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపల్ శేఖర్, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ దుర్గ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# భక్తిశ్రద్ధలతో ఛట్ పూజ

**శామీర్ పేట్, అత్వెల్లి చెరువుల్లో పూజలు చేసిన ఉత్తర భారతీయులు**

**ఛట్ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** దీపావళి పండుగ తరువాత 6 రోజుల తరువాత ఎంతో భక్తిశ్రద్ధ లతో మర్వాడీలు ఛట్ పూజలు చేసుకున్నారు. శామీర్ పేట్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు, మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి చెరువులో మార్వాడీలు ఛట్ పూజలు చేసుకున్నారు. భక్తిశ్రద్ధ లతో ఉత్తర భారతీయులు చెరువులలో స్నానాలు చేసి, హారతులు ఇచ్చారు. మంగళవారం శామీర్ పేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు, మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి చెరువులో ఉత్తర భారతీయులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ఛట్ పూజల్లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరం నుండే కాకుండా బీహార్, యూపీ, బెంగాల్ రాష్ట్రాల్లో ఉన్న ఉత్తర భారతీయులు ఛట్ పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మానవ జీవనం సాగాలంటే సూర్యశక్తి కావాలని, సూర్య భగవానుడికి పూజ చేసి శక్తి ఇవ్వాలని ఆశీర్వాదం అందించాలని మీరంతా పూజలు చేస్తారన్నారు. హైదరాబాద్ సిటీ పరిస రాల్లో చెరువులన్నీ చచ్చిపోయాయని, వాటన్ని టిని పునర్ జీవనం చేసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. శామీర్ పేట్ పెద్ద చెరువులో నీరు చాలా మంచిగా ఉన్నాయని, అత్వెల్లి లోని చెరువును కూడా వచ్చే సంవత్సరంలోపు మంచి ఏర్పాట్లు చేసుకుందామన్నారు. హైదరాబాదులో మాత్రమే కాదు దేశమంతా బీహార్, యూపీ, బెంగాల్ వారు విస్తరించి ఉన్నారని, నిర్మాణ రంగంలో ఎక్కువమంది బిహారీలే పనిచేస్తున్నా న్నారు. డైరీఫాంలో, కోళ్ళ ఫారం ఫీడ్ ప్లాంట్లలో, కాటన్, మిర్చి గోదాముల్లో, రైస్ మిల్, చర్లపల్లి, ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియా పరిశ్రమల్లో పని చేసేవారు ఎక్కువ బిహారీలే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ బీజేపీ మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, బిజెపి నాయకులు నందారెడ్డి, రాజేశ్వర్ గుప్త, మల్లికా ర్జున్, శ్రీకాంత్ రెడ్డి, జగన్ గౌడ్, బిహారీ సమాజం నుంచి ప్రమోద్ శర్మ, తికధర్ యాదవ్, భావేష్ యాదవ్, నరేంద్ర సింగ్, ముని లాల్ శర్మ, బిపిన్ శర్మ, సురేష్ శర్మ, దీపక్ పాండే, జనసేన సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతండ్రి సత్య నారాయణ రావు మంగళవారం తుదిశ్వాస విడిచారు. వారి పార్థివ దేహానికి నివాళు లు అర్పించి హరీష్ రావు ని పరామర్శి ంచిన వరంగల్ తూర్పు మాజీ శాసన సభ్యులు నన్నపునేని నరేందర్.

## శ్రీ గురు నానక్ దేవ్‌జీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ముస్తాబ్

**నవంబర్ 5 వరకు ఉత్సవాలు**



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** శ్రీ గురు నానక్ దేవ్ జీ మహారాజ్ 565వ జయంతి వేడుకలను గురుద్వారా శ్రీ గురుసింగ్ సభ, సికింద్రాబాద్, గురు సింగ్ సభ, విశాల్ నగర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 24 నుంచి నవంబర్ 5, 2025 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశాల్ నగర్ కీర్తన్ నవంబర్ 1వ తేదీ సాయంత్రం 3:30 గంటలకు గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై, విశాల్ నగర్‌లో ముగుస్తుంది. నవంబర్ 3వ తేదీ సోమవారం నాడు గురు సింగ్ సభ, ఎగ్జిబిషన్ గ్రౌండ్, ఎం.ఎం.టి. మార్కెట్, నాంపల్లి రోడ్, హైదరాబాద్ లో ప్రత్యేక నామవన్ దీవాన్ కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా కీర్తనీ జథా గాయనీ సింగ్ జీ శ్రీనగర్ వాలే, భాయ్ బల్జీత్ సింగ్ జీ యూఎస్ఏ వాలే, భాయ్ హర్జిందర్ సింగ్ జీ శ్రీనగర్ వాలే, భాయ్ మర్కండా వాలే వంటి ప్రసిద్ధ కీర్తనీ జథాలు గురుబాణీ కీర్తన, కథా ద్వారా శ్రీ గురు నానక్ దేవ్ జీ మహారాజ్ బోధనలను ప్రతిపాదించనున్నారు. ఈ పవిత్ర వేడుకలో భక్తులు, కుటుంబ సభ్యులు, మిత్రు లతో కలిసి విస్తృతంగా పాల్గొని, శ్రీ గురు గ్రంథ్ సాహిబ్ జీ మహారాజ్ ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు మాజీ ఎంపీ నామ పరామర్శ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కేసీఆర్ కు బావ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగా లని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు.

## కొరట్లగూడెంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం కొరట్ల గూడెం లో జన హృదయ నేత పాలేరు అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు షేక్ షాజహాన్ ఇంటి దగ్గర ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రెడ్డి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రం లో జరగనున్న బర్త్ డే వేడుకలకు భారీ బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బయ్య గాధే నరసింహ రావ్ మార్తి వెంకటరామయ్య, షేక్ సైదా బచ్చలకూరి సత్యం మార్తి రామకృష్ణ షేక్ ఖజామియా పసుపులేటి వెంకటేశ్వర్లు పసుపులేటి సుబ్బయ్య గరిడేపల్లి నాగరాజు బచ్చలకూరి ప్రసాద్ బచ్చలకూరి వినోద్, షేక్ మహబూబ్ పాషా షేక్ లాల్ పాషా చిగురు పాటి వర్ధవర్ధన్ రావూరి ప్రకాష్ గడిపల్లి నవీన్ గడిపల్లి శ్రీను బచ్చలకూరి వంశీ షేక్ జానీ మార్తి ఉపేందర్ మార్తి సురేష్ మార్తి బాలరాజు సంగయ్య షేక్ ఉస్మాన్ షేక్ నాగుల్ మీరా వెలిశాల నాగేశ్వర్ రావు వెలిశాల సతీష్ పల్లపాటి శ్రీను బచ్చలకూరి ఆంధ్ర బాబు బచ్చలకూరి సురేష్ గోపి నాగులు బచ్చలకూరి సతీష్ బచ్చలకూరి నాగేశ్వర్ రావు పగిడికత్తుల వెంకటేశ్వర్లు బచ్చలకూరి అఖిల్ బచ్చల కూరి గోపి గుండా నరేష్ కొత్తపల్లి సాయి బచ్చల కూరి ప్రతాప్ కొత్తపల్లి సాయి గడిపల్లి శ్రీను షేక్ నజీర్ షేక్ ఈర్ఫాన్ షేక్ జాని పాషా బచ్చలకూరి వంశీ ఊటుకూరి మధు గొల్ల రవితేజ వంగవీటి సాయి బచ్చలకూరి శ్రీకాంత్ బచ్చలకూరి లచ్చయ్య బచ్చలకూరి రాములు బచ్చలకూరి సందీప్ బచ్చలకూరి నరసయ్య బచ్చలకూరి తనయ్ శ్యామ్ కుమార్ రావూరి సాయి గుండా నరేందర్ మార్తి భరత్ బచ్చలకూరి నాగేశ్వర్ రావు బచ్చలకూరి అఖిల్ బచ్చలకూరి విష్ణు బచ్చలకూరి సాయి బచ్చలకూరి వినయ్ బచ్చలకూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో బైక్ ర్యాలీ



## ర్యాలీలో పాల్గొన్న ఏసీపీ కేపీవీ రాజు

## రక్తదాన శిబిరాలు ఏర్పాటు

## విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్

## షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ కాంపిటీషన్

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు ఘన నివాళ్ళు అర్పిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, పలు ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులు ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పాల్గొన్నారు. ఆపద కాలంలో పోలీసులు రావాలంటే డయల్ -100కి సమాచారం అందించాలన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 21 నుండి ఈ నెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహి స్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని సూచించారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, పోలీసులు, విద్యార్థులు ఉత్సావంతంగా పాల్గొన్నారు

# పండితాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు పొంగులేటి అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగులేటి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అభిమానులకు ఈరోజు ఒక పండుగ రోజు అని పుట్టినరోజులు అందరికీ వస్తాయి సంవత్సరాలు క్యాలెండర్లు మాత్రమే మారుతుంటాయని పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటారని అలాంటి వ్యక్తుల జాబితాలో మన పొంగులేటి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్ బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్ జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం మేకల మల్లికార్జునరావు ఎస్ కే రబ్బానీ పాషా మేకల మహేష్ బాబు శీలం పుల్లయ్య గుగులోత్ రవి దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ చల్ల మల్లయ్య భూక్య నాగేంద్రబాబు పాడబండ్ల ప్రసాదు బండి లక్ష్మీనర్సు బండి ఉపేందర్ చల్ల పెద్ద మల్లయ్య బండి ఎల్లయ్య జలగం శ్రీను మేకల లక్ష్మీనారాయణ బానోతు లక్ష్మ చింతల వెంకటేశ్వర్లు బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ సబ్బీర్ అలీ కుటుంబానికి అండగా ఉంటాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పటం కాంగ్రెస్ కార్యకర్తల్లో మనోధైర్యం పెంచిందని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హఫీజ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహా క్యాడర్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్‌నగర్‌లో ఉన్న హఫీజ్ పీర్ షబ్బీర్ నివాసంలో ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు .షబ్బీర్ లేనిలోటు తీర్చలేమన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న గారి లక్ష్మా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బస్తీ దవాఖాన ప్రారంభోత్సవం.

## నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుబాటులో కి ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ (బీజేఎంసీ) పరిధిలోని కిస్మాతపూర్, దర్గాలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానానులి రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్లు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బస్తీలో, కాలనీలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కిస్మాతపూర్ లోని దర్గా లో ఈ దవాఖానా ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాధారణ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా, నాణ్యమైన వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ దవాఖానాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు పలు రకాల ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, మౌలిక వసతులతో పాటు వైద్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని అయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, వైద్యాధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఐటియు నాలుగవ మహాసభలను జయ ప్రదం చేయండి.

## పాలడుగు భాస్కర్.




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యాలయం కాటేదాన్ లో సిఐటియు నాలుగవ రంగారెడ్డి జిల్లా మహాసభల పోస్టరు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా గైడ్ భూపాల్ హాజరై మాట్లాడుతూ...కార్మిక వర్గ సమస్యలపై సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నవంబర్ 10,11 తేదీలలో రంగారెడ్డి జిల్లా మహాసభ జరగబోతుందని పదవ తేదీన వేలమంది కార్మికులతో బహిరంగ సభ కాటేదాన్ చౌరస్తాలో స్వప్న థియేటర్ ఎదురుగా నిర్వహించబోతున్నామని ఈ బహిరంగ సభ విజయవంతానికి కార్మికులు సహాయ, సహకారాలు అందించాలని వారి హక్కుల కోసం మహాసభలలో అనేక తీర్మానాలు రూపొందిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈ మహాసభలలో ఐక్య ఉద్యమాలు నిర్మించబోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సోమన్న, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు జే. రుద్రకుమార్, డి జగదీష్ జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్ల ఆస్తి కబ్జా ?

**యాజమాన్య హక్కులు లేవు !**

**పెట్రోల్ డీసెల్, కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే..**

**వారసత్వ ఆస్తిగా పంపకాలు**

**సీఎం రేవంత్ కు లేఖ రాస్తా**

**మాజీమంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** అక్రమంగా రూ.100 కోట్ల విలువైన ఆస్తి కబ్జా పర్వంలో తచ్చాడుతుంది. నాడు ప్రజా అవసరాల నిమిత్తం పెట్రోల్ డీసెల్, కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే...వారసత్వ ఆస్తిగా పంపకాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. మంగళ వారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని హైకోర్టు కూడా వెల్లడించిందన్నారు. అక్రమ ఆస్తుల స్వాధీనం కోసం ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు చెప్పారు. అక్రమంగా వినియోగిస్తున్న 20 గుంటల స్థలాన్ని మునిసిపల్ స్వాధీనం చేసుకొని, ప్రజావసరాలకు వినియోగించాలన్నారు.

పట్టణంలో టవర్ రోడ్డు విస్తరణ 1994 లో మాస్టర్ ప్లాన్ అమలు కోసం రోడ్డు 60 ఫీట్ల వరకు ఆమోదం పొందగా, సహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే, పరిహారం చెల్లించాలన్నారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి 60 ఫీట్ల వరకు విస్తరించామన్నారు. టవర్ రోడ్డు సైతం విస్తరించినం, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం మునిసిపల్ లో ప్రతిపాదనలు చేసినా అప్పటి ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదన్నారు. అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది, న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్యకు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది. కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు.1952 లో మున్సిపల్ 20 గుంటలు.. పెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం రూ. రు.2 వేల విలువతోకేటాయించిందన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీర మల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదన్నారు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించలేకపోయారు. దారం వీర మల్లయ్య మరణనంతరం వారి వారసులు కిబాలాను తెరపైకి తీసుకు వచ్చారన్నారు. కిబాల 1952 లో కేటాయించినట్లు పేర్కొనగా, 1958 లో పత్రం తయారీ అయినట్లు తేలిందన్నారు. మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగిందని, ఆక్రమణ దారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు, కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ తో కోర్టులను ఆశ్రయించ లేదన్నారు. దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులు నిర్ధారించలేదని, 2004 లో మున్సిపల్ ఆస్తులు రక్షించాలి, అక్రమ దారులను తొలగించాలని, జగిత్యాల మున్సిపల్ సబ్ కమిటీ వేయగా, వివిధ అంశాలు పరిశీలించి, కి బాల అనుమానస్పదంగా ఉందని తేల్చారు. భూమి కూడా కేవలం పెట్రోల్ డీసెల్ కిరోసిన్ కోసం మాత్రమే కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ నంబర్ 140 ద్వారా తీర్మానం చేసిందన్నారు. యాజమాన్య హక్కులు లేకుండానే క్రయ, విక్రయాలు చేశారు. వీరమల్లయ్య సోదరుడు పురుషోత్తం వారసత్వ ఆస్తిగా భాగాలు చేసుకున్నారన్నారు. రెవెన్యూ రికార్డులలో 1954-55

కాస్లాపహని లోగానీ, పహానిలో గాని పేరు నమోదు కాలేదు, కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు యాజమాన్య హక్కులను గమనించడం లేదుని, రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారు.పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారు.మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని, యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టు ఆదేశించింది. రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలో కావాలని మాత్రమే కోర్టు సూచించింది.1952 లో పెట్రోల్ డీసెల్, కిరోసిన్ పంపు కోసం భూమి కేటాయించినట్లు గా పేర్కొనగా, 1958 లో అమలు చేసినట్లు గా ఉందని కోర్టు తెలిపింది.కిబాలను దారం వీర మల్లయ్య మున్సిపల్ కు జీవిత కాలం సమర్పించకాపోవడం కిబాల అనుమానంగా ఉందని ప్రకటించింది.దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారు,దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని,పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేనిది సమర్పించారని కోర్టు పేర్కొంది, సహజంగా మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించరాదు. ప్రభుత్వ అనుమతి పొందినట్టు ఏవిధమైన ఆదారం లేదు.మున్సిపల్ కౌన్సెల్ చేసిన తీర్మానం ఇప్పటికీ తీర్మానం అమల్లో ఉంది. దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కులు ధృవీకరించుకోలేదు. పహనీలో పేరు నమోదు కాలేదు. కి బాలా అనుమానంగా ఉంది. యాజమాన్య హక్కుల ధృవీకరణ కోసం కోర్టు కక్షిదారులకు సూచనలు చేసింది. కోర్టు తీర్పు వచ్చి 16 సంవత్సరాలు అవుతుంది.. ఇప్పటి వరకు కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు. ఉద్దేశపూర్వకంగా కోర్టును ఆశ్రయించడం లేదన్నారు. యాజమాన్య హక్కులు ధృవీకరించుకోకపోతే 20 గుంటలపై ఆస్తి హక్కు ఉండదు, ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారన్నారు.

హై కోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయి. మున్సిపాలిటీ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.పట్టణంలో రోడ్డు విస్తరణలో పెట్రోల్ బంక్ జనరేటర్ ప్రధాన ఆటంకంగా మారింది. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదు. నిజంగా యాజమాన్య హక్కులు ఉంటే కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు . జగిత్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు రక్షింప చేయడం ప్రతి పౌరుడి, ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత. రాజ్యాంగంలో నాలుగో పిల్లర్ గా పేర్కొన్న పాత్రికేయులకు కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.

# సిటిజన్ క్లబ్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.

**పేకాట ఆడుతున్న50 మంది పై కేసు నమోదు.**

**ఎం. రవీందర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** సిద్దిపేట పట్టణంలోని ఒక క్లబ్బులో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న 50 మంది పై కేసు నమోదు చేశారు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సిటిజన్ క్లబ్ లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు వన్ టౌన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించినట్లు తెలిపారు 6 టేబుల్ చుట్టూ 50 మంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి విచారించగా 50 మందిలో ఇద్దరు వ్యక్తులు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేయగా మరో ఐదుగురు 20 ప్లాస్టిక్ కాయిన్స్ కలిగి ఉన్నట్లు తెలిపారు మిగిలిన 43 మంది క్లబ్బులో పేకాట ఆడి ఆ తర్వాత వివరాలను స్కోర్ కార్డులు నమోదు చేసుకుని క్లబ్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత ఎవరికి రావాల్సిన డబ్బులు వాళ్లు తీసుకుంటున్నట్లు విచారణలో తెలిసిందన్నారు ఈ మేరకు సిటిజన్ క్లబ్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ తో కలిపి 50 మందిని అదుపులోకి తీసుకొని రెండు సెల్ ఫోన్లు 8 ప్లే కార్డ్స్ సెట్స్ ఆరు స్కోర్ కార్డులు 20 ప్లాస్టిక్ కాయిన్స్ ని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 50 మందిపై గేమింగ్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఇకనుండి ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

# మారోజు వెంకటమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన కంచర్ల రామకృష్ణారెడ్డి



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన మారోజు వెంకటమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఆయిల్ పెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో పోన్నాల వెంకటేశ్వర్లు, కడారి సైదులు, గూడెపు పరమేష్, వెంకన్న,మధు, మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి సైకిల్ బహుకరణ

**కోదాడ అక్షిత ప్రతినిధి** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వి . నయన్ కు పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్ కె ఖాజా మియా సైకిల్ ను బహుకరించడం జరిగింది. కోదాడ పట్టణ పరిసర గ్రామం లక్ష్మీపురం కాలనీ నుండి బడికిరోజు రెండు కిలోమీటర్లు నడిచి రావడం, లేదా ఆటో చార్జీలు పెట్టుకొని రావటం ఇబ్బందిగా ఉన్న పేద అనాధ



విద్యార్థికి సైకిల్ అందించి తోడ్పాటు ఇవ్వడం పట్ల ఉపాధ్యాయునికి కోదాడ ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ అభినందనలు తెలియజేసినారు. ఉపాధ్యాయుల తోడ్పాటును స్వీకరించిన విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో పదిమందికి సహాయం చేసే విధంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు రామకృష్ణ బడువుల సైదులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి.

**నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి.**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి. ఈ దాడి న్యాయ వ్యవస్థ , భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించవచ్చు.తక్షణ మే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రభాకర్ డిమాండ్ చేశారు .

నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి కాదు భారత రాజ్యాంగ న్యాయ వ్యవస్థపై మనువాదుల దాడి భారతదేశానికి తలమానికమైన సుప్రీంకోర్టు భారత రాజ్యాంగ విధివిధానాలను అవలంబిస్తూ దేశానికి దిక్సూచి మార్గదర్శకం చేస్తూ ఉన్నటువంటి భారతదేశ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి ని ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తోందూరీ ఎల్లయ్య బహుజన్,కండె సుధాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము వెంకటేష్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు,వేముల జగదీష్,గిన్నారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్‌ని గెలిపిస్తాయి

**టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పలు బూత్ లలో కాంగ్రెస్ అభ్యర్థి ,నవీన్ యాదవ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన టీపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్. వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా సంక్షేమానికి అభివృద్ధికి మారు పేరు కాంగ్రేస్ పార్టీ అని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో బస్తీ ప్రజలందరికి అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు నవీన్ యాదవ్ ని ఖచ్చితంగా గెలిపిస్తామని ఓటర్లు హామీ ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్, కార్యకర్తలు ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్,అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ఫోర్జిమెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్,



ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలన పై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలక ందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్క రూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉంద న్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరి ంచారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్జిమెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మహేందర్ నేతృత్వంలో యువతకు 'పోలీస్ పాఠాలు'

**నెక్కొండలో సైబర్ క్రైమ్స్, షి టీమ్స్‌పై సమగ్ర అవగాహన**

**అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నెక్కొండ ఎస్సై మహేందర్ చొరవతో 'ఓపెన్ హౌస్' విజయం**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, నెక్కొండ ఎస్సై మహేందర్ ప్రత్యేక చొరవతో విద్యార్థులకు చట్టం, శాంతిభద్రతల పరిరక్షణపై చక్కటి అవగాహన కల్పించారు. నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేందర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమంలో విద్యోదయ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ స్వయంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క దైనందిన పనితీరును, ప్రజల నుండి ఫిర్యాదులను (పిటిషన్లు) స్వీకరించే విధానాన్ని, మరియు కేసులను నమోదు చేసే పద్ధతిని ప్రత్యక్షంగా వివరించారు. తన చాంబర్, రైటర్స్ రూమ్ యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు తెలియజేశారు.అంతేకాకుండా, ఆధునిక సమాజంలో యువత ఎదుర్కొనే కీలక సవాళ్లపై ఎస్సై మహేందర్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా, ఆన్‌లైన్ మోసాలను గుర్తించడం, వాటిని రిపోర్టు చేయడం, సైబర్ భద్రత నియమాలను పాటించడంపై ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. యువత తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను ఆయన విద్యార్థులకు చెప్పారు. ముఖ్యంగా, మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం పనిచేసే షి టీమ్స్ ఆపరేషన్, వారు అందించే తక్షణ సహాయ సేవలను గురించి ఎస్సై మహేందర్ సమగ్రంగా వివరించారు. అత్యవసర సేవలకు ఉపయోగించే డయల్ 100 మరియు కంట్రోల్ రూమ్ నుండి పెట్రోలింగ్ వాహనాల వేగవంతమైన స్పందన గురించి కూడా ప్రదర్శించారు.పోలీసుల త్యాగం మరియు వ్యవస్థాగతమైన కృషిని విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎస్సై మహేందర్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ అనుభవం తమకు ఎంతో ఉపయోగపడిందని, పోలీసు వ్యవస్థపై గౌరవం పెరిగిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.





# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో

# స్పష్టమైన పురోగతి పెంచాలి

**క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలి**

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ నారాయణ రెడ్డి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై, వనమహోత్సవం ఎన్ఆర్ఇజిఎస్, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డీవోలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎపిఎమ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇండ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం చేయని వాటిని వెంటనే ప్రారంభించాలని, మార్క్ అవుట్ చేసిన ఇండ్లను బేస్మెంట్ లెవల్ కు తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిజమైన పేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టేలా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.



వనమహోత్సవం పై సమీక్షిస్తూ ప్రతి గ్రామ, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో ఇన్స్టిట్యూట్లో వైకుంఠ ధామాలలో, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి అయ్యేలా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను పరిశీలించుటకు టీంలు ఏర్పాటు చేసి నవంబర్ 1వ తేది నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా గ్రామీణ పథకం ద్వారా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని పాఠశాలలో గురుకులాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రతిరోజు పారిశుద్ధ్యం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో గురుకులాలలో మరమ్మతులు చేపట్టవలసిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని కొత్తగా నిర్మించే దగ్గర మరుగుదొడ్లను నిర్మించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, సివిల్ సప్లై అధికారి వనజాత, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఆర్డీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో ఆర్.శ్రీనివాసరెడ్డికి పీహెచ్ డీ...



**పటాన్చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు.'రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్,సీరం అల్బుమిన్, డీఎన్ఏల పరస్పర చర్యపై'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధన జీవసంబంధమైన స్థూల అణువులతో బెంజోథియాజోల్ అనలాగ్ ల పరమాణు పరస్పర చర్యలను అర్థం చేసుకోవడానికి విలువైన సహకారాన్ని అందిస్తోంది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ కేతన్ సాహూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రెడ్డి అధ్యయనం రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్ ద్వారా డీఎన్ఏ, హ్యూమన్ సీరం అల్బుమిన్ (హెచ్ఎస్ఏ)లో ప్రేరేపించిన బైండింగ్ లక్షణాలు, థర్మోడైనమిక్ పారామితులు,నిర్మాణాత్మక మార్పులను అన్వేషించినట్టు తెలియజేశారు.మాలిక్యులర్ డాకింగ్ సిమ్యులేషన్ ల ద్వారా ప్రయోగాత్మక పరిశీలనలకు మరింత మద్దతు లభించింది. ఈ పరిశోధన ఫలితాలు హేతుబద్ధమైన ఔషధ రూపకల్పన,ఔషధ పంపిణీ వ్యవస్థలు,మెరుగైన జీవసంబంధ కార్యకలాపాలతో కొత్త హైబ్రిడ్ ఉత్పన్నాల అభివృద్ధిలో సంభావ్య అనువర్తనాలను కలిగి ఉన్నాయి.ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు ఇతర విభాగాధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళ్లు

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరామర్శ**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** కేసీఆర్ కు బావ మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం తెలిపారు.వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హైదరాబాద్ నందు కోకాపేట్లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఉన్నారు.

# సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్పై దాడి ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు..

**మతోన్మాద శక్తుల దుష్టకర ఖండన**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య.**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్పై జరిగిన దాడిని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య తీవ్రంగా ఖండించారు. సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు.హిందూ మతోన్మాదులే వెనుక ఉన్నారు.ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని, సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు, రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని. ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు.గవాయ్పై దాడి అంటే రాజ్యాంగంపైనే దాడి అని తెలిపారు సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని లాలయ్య పిలుపునిచ్చారు.

**రాష్ట్రపతి, ప్రధాని, హెూం మంత్రి స్పందించాలి**

ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హెూం మంత్రి తక్షణమే స్పందించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య డిమాండ్ చేశారు."ఇది దేశ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి అని అన్నారు. మతోన్మాద శక్తుల కుట్రకు ప్రజలు అప్రమత్తం కావాలి దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఇది కొత్త భారత్ కాదు పాత మను రాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి అని తెలంగాణ అంబేద్కర్ సంఘం తీవ్రంగా ఖండించింది ఇట్టి కార్యక్రమంలో తుకారాం నాయక్, నవనీత్, ఆనంద్, శ్యామ్ , చైతన్య పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** జిల్లాలో అన్ని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా ధాన్యం సేకరణ, కేంద్రం లో అన్ని సదుపాయాలు, తేమశాతం రాగానే వెంటలే లోడ్ చేసేవిధంగా పనిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి అదేశించారు. మంగళవారం కొమురవెల్లి మండలం మరిముస్యాల మరియు గౌరయపల్లి గ్రామాల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. సెంటర్ లలో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంతాలు, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్. షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ శాఖ సూచనల మేరకు అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలు కొయ్యని వారు వాయిదా వేయాలని కోసిన వారు టర్పాలిన్ కవర్లు కప్పి చుట్టూ నీరు చేరకుండా కాలువల చేసుకోవాలని సూచించారు. గన్ని బ్యాగ్ లు చిరిగినవి వస్తున్నాయని వాటిలో ధాన్యం నింపేలా లేవని వాటిని మార్చాలని రైతులు కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. చిరిగినవి అన్ని పక్కకు పెట్టాలని మంచి గన్నిలలో మాత్రమే నింపాలని అలాగే ధాన్యం వ్యవసాయ క్షేత్రం వద్ద అరబెట్టుకుని తీసుకురావాలని రైతులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట ఏపీఎం లు, సెంటర్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# బూరుగు కౌసల్య కన్నుమూత

**ఘన నివాళులర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నర్సంపేట బీసీ నాయకులు బూరుగు రాజేంద్రప్రసాద్, బూరుగు సురేష్ల మాతృమూర్తి అయిన బూరుగు కౌసల్య (ద్వారకపేట, నర్సంపేట నివాసి) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మంగళవారం ఉదయం వారి నివాసానికి చేరుకున్నారు. కౌసల్య మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం, బూరుగు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కూడా కౌసల్య మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల ఉపాధ్యక్షులు గాండ్లోజు సురేందర్, పట్టణ యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజ్ గౌడ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ నాయకులు గోపగాని వెంకన్న గౌడ్, కొయ్యెడి సంపత్, నూనె రంజిత్ ముదిరాజ్, మంద మల్లేశం ముదిరాజ్, గుండం వెంకటేశ్వర్లు, కాసుల లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం వల్ల అధికారులు

# అలెర్ట్‌గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు.

వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్ల, మరియు మండల అగ్రికల్చర్ అధికారుల, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,రైతులకు ఎలాంటి పంట నష్టం,ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్కెట్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి,డి యం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల పైన అవగాహన అవసరం

**కార్పొరేటర్ సురేష్ జోషి**






**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ మహానగర పాలక సంస్థ, ఆధ్వర్యంలో ఎం.ఎచ్. నగర్ లో స్థానిక స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ మహానగర పాలక సంస్థ 13 డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, మాట్లాడుతు ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయనీ ఆపదలో వెంటనే 1930 నెంబర్ కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధరనీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కల్లెపు శోభారాణి, ఈదునూరి రమేష్, బ్యాంక్ సిబ్బంది,భాస్కరా చారి. మెప్మ సి.ఓ. అలీ, స్వయం సహాయక సంఘాల మెప్మ ఆర్.పి.లు,సంస్థ ఫీల్డ్ ఆఫీసర్, లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ,కళాకారులు,స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలతో,బ్యాంకు ఖాతా దారులు పాల్గొన్నారు.

# రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**వలిగొండ /అక్షిత న్యూస్:** మరో రెండు మూడు రోజులపాటు వర్షాబావ ప్రభావం ఉంటుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కాపాడుకునేందుకు తగిన ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు. తడిసిన నల్లబారిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసేలా చూస్తామని అధికారులందరూ రైతుల పక్షాన ఉంటారని ఆయన అన్నారు. తడిసిన ధాన్యాన్ని తక్షణమే ఆరబెట్టలని ఆదేశించారు. తేమశాతం తగ్గిన వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. తూకం వేసిన బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఆర్ఐ కరుణాకర్ రెడ్డి, ఏవో అంజనీదేవి, పంచాయతీ సెక్రటరీ జిపిఓ తదితరులు పాల్గొన్నారు